పత్రికా ప్రకటన,

తేది. 08.01.2019.

జనవరి 13 నుండి15 వరకు సికింద్రాబాద్ లోని పరేడ్ మైదానంలో జరిగే ఇంటర్నేషనల్ కైట్ & స్వీట్ ఫెస్టివల్ నిర్వహణ ఏర్పాట్ల పై క్షేత్రస్థాయిలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం.

ఈ సమీక్షా సమావేశంలో పోలీసు, GHMC, వాటర్ వర్క్స్ అధికారులు పాల్గొన్నారు. గత ఏడాది నిర్వహించిన ఇంటర్నేషనల్ కైట్ & స్వీట్ ఫెస్టివల్ కు సుమారు 8 లక్షల మంది సందర్శకులు పాల్గొన్నారని వెల్లడించారు. ఈ సంవత్సరం 10 లక్షల పైన సందర్శకులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

కైట్ & స్వీట్ ఫెస్టివల్ లో పాల్గొనేందుకు వచ్చే సందర్శకుల వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, స్వీట్స్ స్టాల్స్ ఏర్పాటు, కైట్ ఫ్లేయర్స్  జోన్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఫుడ్ కోర్టుల ఏర్పాటు, మంచినీటి సరఫరా తో పాటు వ్యర్థ పదార్థాలను తొలిగింపు పై ప్రధానంగా అధికారులతో చర్చించారు పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం.

పరేడ్ గ్రౌండ్ క్షేత్ర స్థాయి పర్యటనలో ప్రభుత్వ కార్యదర్శి బుర్రా వెంకటేశం తో పాటు సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, ఇండియా టూరిజం రీజినల్ డైరెక్టర్ శంకర్ రెడ్డి, పర్యాటక శాఖ అధికారులు మహేష్, శశిధర్, నార్త్ జోన్ ట్రాఫిక్, పోలీసు అధికారులతో పాటు GHMC, వాటర్ వర్క్స్ అధికారులు, దేశంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చి, తెలంగాణ లో స్థిరపడిన  వివిధ రాష్ట్రాల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.